# Samvidhan Divas (Constitution Day) Celebrated at Dravidian University on 26th November 2019

తేది:26.11.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా 70వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. మంగళవారం వర్సిటీ కందుకూరి వీరేశలింగం ఆడిటోరియంలోని సెమినార్ హాలులో వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక, విద్యార్థినీ విద్యార్థులతో రాజ్యంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 70 ఏళ్ళు గడిచిందని, భారతదేశ రాజ్యాంగాన్ని గౌరవించి ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకోవాలని కోరారు. దేశంలో 130 మంది కోట్ల ప్రజలందరూ రాజ్యాంగాన్ని విశ్వవిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోది, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాల ఉపన్యాసాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు 11 గంటల నుండి 12.30 గంటల వరకు వీక్షించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాసకుమార్, డీన్లు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



